# ఆదికాండము 41 వ అధ్యాయము

## ఫరో కనిన కల

రెండేండ్లు గడిచిన తరువాత ఫరో ఒక కలను కనెను. అందులో అతడు ఏటిదగ్గర నిలిచియుండగా 2 చూపునకు అందమైనవియు బలిసి నవియునైన యేడు ఆవులు యేటిలో నుండి పైకి వచ్చుచు జమ్ములోమేయుచుండెను. 3 వాటి తరువాత చూపునకు వికారమై చిక్కిపోయిన మరి యేడు ఆవులు ఏటిలోనుండి పైకి వచ్చుచు ఏటి యొడ్డున ఆ ఆవులదగ్గర నిలుచుండెను. 4 అప్పుడు చూపునకు వికారమై చిక్కిపోయిన ఆ ఆవులు చూపునకు అందమై బలిసిన ఆవులను తినివేయుచుండెను. అంతలో ఫరో మేలుకొనెను. 5 అతడు నిద్రించి రెండవసారి కలకనెను. అందులో మంచి పుష్టిగల యేడు వెన్నులు ఒక దంటున పుట్టుచుండెను. 6 మరియు తూర్పు గాలిచేత చెడిపోయిన యేడు పీల వెన్నులు వాటి తరువాత మొలిచెను. 7 అప్పుడు నిండైన పుష్టిగల ఆ యేడు వెన్నులను ఆ పీల వెన్నులు మ్రింగివేసెను. అంతలో ఫరో మేలుకొని అది కల అనిగ్రహించెను. 8 తెల్లవారి నప్పుడు అతని మనస్సు కలవరపడెను గనుక అతడు ఐగుప్తు శకునగాండ్రనందరిని అక్కడి విద్వాంసులనందరిని పిలువనంపి ఫరో తన కలలను వివరించి వారితో చెప్పెను గాని ఫరోకు వాటి భావము తెలుపగలవాడెవడును లేక పోయెను. 9 అప్పుడు పానదాయకుల అధిపతి-నేడు నా తప్పిదములను జ్ఞాపకము చేసికొనుచున్నాను. 10 ఫరో తన దాసులమీద కోపగించి నన్నును భక్ష్యకారుల అధిపతిని మా ఉభయులను రాజసంరక్షక సేనాధిపతి యింట కావలిలో ఉంచెను. 11 ఒక రాత్రి నేను అతడు మేమిద్దరము కలలు కంటిమి. ఒక్కొకడు వేరువేరు భావములు గల కలలు చెరి యొకటి కంటిమి. 12అక్కడ రాజసంరక్షక సేనాధిపతికి దాసుడైయుండిన యొక హెబ్రీపడుచువాడు మాతో కూడ ఉండెను. అతనితో మా కలలను మేము వివరించి చెప్పినప్పుడు అతడు వాటి భావమును మాకు తెలిపెను. 13 అతడు మాకు ఏయే భావము తెలిపెనో ఆయా భావముల చొప్పున జరిగెను. నా ఉద్యోగము నాకుమరల ఇప్పించి భక్ష్యకారుని వ్రేలాడదీయించెనని ఫరోతో చెప్పగా 14 ఫరో యోసేపును పిలువనంపెను. కాబట్టి చెరసాలలో నుండి అతని త్వరగా రప్పించిరి. అతడు క్షౌరము చేయించుకొని మంచి బట్టలు కట్టుకొని ఫరోయొద్దకు వచ్చెను. 15 ఫరో యోసేపుతో- నేనొక కల కంటిని, దాని భావమును తెలుపగలవారెవరును లేరు. నీవు కలను విన్నయెడల దాని భావమును తెలుపగలవని నిన్ను గూర్చి వింటినని అతనితో చెప్పినందుకు16 యోసేపు-అది నావలన కాదు, దేవుడే ఫరోకు క్షేమకరమైన ఉత్తరమిచ్చునని ఫరోతో చెప్పెను. 1 అందుకు ఫరో- నాకలలో నేను ఏటియొడ్డున నిలుచుంటిని. 18 బలిసినవియు, చూపున కందమైనవియునైన , యేడు ఆవులు ఏటిలోనుండి పైకివచ్చి జమ్ములో మేయుచుండెను. 19 మరియు నీరసమైన బహు వికార రూపము కలిగి చిక్కిపోయిన మరి యేడు ఆవులు వాటి తరువాత పైకి వచ్చెను. వీటి అంత వికారమైనవి ఐగుప్తు దేశమందు ఎక్కడను నాకు కనబడలేదు. 20 చిక్కిపోయి వికారముగానున్న ఆవులు బలిసిన మొదటి యేడు ఆవులను తినివేసెను. 21 అవి వాటి కడుపులో పడెను గాని అవి కడుపులో పడినట్టు కనబడలేదు, మొదట ఉండినట్లే అవి చూపునకు వికారముగా నుండెను. అంతలో నేను మేలు కొంటిని. 22 మరియు నా కలలో నేను చూడగా పుష్టిగల యేడు మంచి వెన్నులు ఒక్కదంటున పుట్టెను. 23 మరియు తూర్పు గాలిచేత చెడిపోయి యెండిన యేడు పీలవెన్నులు వాటి తరువాత మొలిచెను24 ఈ పీలవెన్నులు ఆ మంచివెన్నులను మ్రింగివేసెను. ఈ కలను జ్ఞానులకు తెలియ చెప్పితినిగాని దాని భావమును తెలుపగలవారెవరును లేరని అతనితో చెప్పెను.

**Chapter 41;** ***Pharaoh's dreams.*** 41:1 And it came to pass at the end of two full years, that Pharaoh dreamed: and, behold, he stood by the river. 41:2 And, behold, there came up out of the river seven well favoured kine and fatfleshed; and they fed in a meadow. 41:3 And, behold, seven other kine came up after them out of the river, ill favoured and leanfleshed; and stood by the *other* kine upon the brink of the river. 41:4 And the ill favoured and leanfleshed kine did eat up the seven well favoured and fat kine. So Pharaoh awoke. 41:5 And he slept and dreamed the second time: and, behold, seven ears of corn came up upon one stalk, rank and good. 41:6 And, behold, seven thin ears and blasted with the east wind sprung up after them. 41:7 And the seven thin ears devoured the seven rank and full ears. And Pharaoh awoke, and, behold, *it was* a dream. 41:8 And it came to pass in the morning that his spirit was troubled; and he sent and called for all the magicians of Egypt, and all the wise men thereof: and Pharaoh told them his dream; but *there was* none that could interpret them unto Pharaoh. 41:9 Then spake the chief butler unto Pharaoh, saying, I do remember my faults this day: 41:10 Pharaoh was wroth with his servants, and put me in ward in the captain of the guard's house, both *me* and the chief baker: 41:11 And we dreamed a dream in one night, I and he; we dreamed each man according to the interpretation of his dream. 41:12 And *there was* there with us a young man, an Hebrew, servant to the captain of the guard; and we told him, and he interpreted to us our dreams; to each man according to his dream he did interpret. 41:13 And it came to pass, as he interpreted to us, so it was; me he restored unto mine office, and him he hanged. 41:14 Then Pharaoh sent and called Joseph, and they brought him hastily out of the dungeon: and he shaved *himself,* and changed his raiment, and came in unto Pharaoh. 41:15 And Pharaoh said unto Joseph, I have dreamed a dream, and *there is* none that can interpret it: and I have heard say of thee, *that* thou canst understand a dream to interpret it. 41:16 And Joseph answered Pharaoh, saying, *It is* not in me: God shall give Pharaoh an answer of peace. 41:17 And Pharaoh said unto Joseph, In my dream, behold, I stood upon the bank of the river: 41:18 And, behold, there came up out of the river seven kine, fatfleshed and well favoured; and

they fed in a meadow: 41:19 And, behold, seven other kine came up after them, poor and very ill favoured and leanfleshed, such as I never saw in all the land of Egypt for badness: 41:20 And the lean and the ill favoured kine did eat up the first seven fat kine: 41:21 And when they had eaten them up, it could not be known that they had eaten them; but they *were* still ill favoured, as at the beginning. So I awoke. 41:22 And I saw in my dream, and, behold, seven ears came up in one stalk, full and good: 41:23 And, behold, seven ears, withered, thin, *and* blasted with the east wind, sprung up after them: 41:24 And the thin ears devoured the seven good ears: and I told *this* unto the magicians; but *there was* none that could declare *it* to me

## ఫరో కనిన కలకు భావము చెప్పిన యోసేపు

25 అందుకు యోసేపు-ఫరో కనిన కల ఒక్కటే. దేవుడు తాను చేయబోవుచున్నది ఫరోకు తెలియజేసెను. ఆ యేడు మంచి ఆవులు ఏడు సంవత్సరములు 26 ఆ యేడు మంచి వెన్నులును ఏడు సంవత్సరములు. 27 కల ఒక్కటే. వాటి తరువాత, చిక్కిపోయి వికారమై పైకివచ్చిన యేడు ఆవులును ఏడు సంవత్సరములు; తూర్పు గాలిచేత చెడిపోయిన యేడు పీలవెన్నులు కరవుగల యేడు సంవత్సరములు. 28 నేను ఫరోతో చెప్పుమాట యిదే. దేవుడు తాను చేయబోవుచున్నది ఫరోకు చూపించెను. 29 ఇదిగో ఐగుప్తు దేశమందంతటను బహుసమృద్ధిగా పంటపండు ఏడు సంవత్సరములు వచ్చుచున్నవి. 30 మరియు కరవుగల యేడు సంవత్సరములు వాటి తరువాత వచ్చును; అప్పుడు ఐగుప్తు దేశమందు ఆ పంటసమృద్ధి యావత్తును మరువబడును.,ఆ కరవు దేశమును పాడుచేయును. 31 దాని తరువాత కలుగు కరవుచేత దేశమందు ఆ పంట సమృద్ధి తెలియబడకపోవును; ఆ కరవు మిక్కిలి భారముగా నుండును. 32 ఈ కార్యమును దేవునివలన నిర్ణయింపబడియున్నది. ఇది దేవుడు శీఘ్రముగా జరిగించును. అందుచేతనే ఆ కల ఫరోకు రెట్టింప బడెను. 33 కాబట్టి ఫరో వివేక జ్ఞానములుగల ఒక మనుష్యుని చూచుకొని ఐగుప్తు దేశముమీద అతని నియమింపవలెను. 34 ఫరో అట్లు చేసి యీ దేశముపైన అధిపతులను నియమించి సమృద్ధిగా పంటపండు ఏడు సంవత్సరములలో ఐగుప్తు దేశమంతటను అయిదవ భాగము తీసికొనవలెను. 35 రాబోవు ఈ మంచి సంవత్సరములలో దొరుకు ఆహారమంతయు సమకూర్చి ఆ ధాన్యము ఫరో చేతికప్పగిం చి ఆయా పట్టణములలో ఆహారమునకై భద్రము చేయవలెను. 36 కరవుచేత ఈ దేశము నశించి పోకుండ ఆ ఆహారము ఐగుప్తు దేశము లో రాబోవు కరవు సంవత్సరములు ఏడింటికి ఈదేశమందు సంగ్రహముగా నుండునని ఫరోతో చెప్పెను.

***Joseph interprets Pharaoh's dreams.***. 41:25 And Joseph said unto Pharaoh, The dream of Pharaoh *is* one: God hath shewed Pharaoh what he *is* about to do. 41:26 The seven good kine *are* seven years; and the seven good ears *are* seven years: the dream *is* one. 41:27 And the seven thin and ill favoured kine that came up after them *are* seven years; and the seven empty ears blasted with the east wind shall be seven years of famine. 41:28 This *is* the thing which I have spoken unto Pharaoh: What God *is* about to do he sheweth unto Pharaoh. 41:29 Behold, there come seven years of great plenty throughout all the land of Egypt: 41:30 And there shall arise after them seven years of famine; and all the plenty shall be forgotten in the land of Egypt; and the famine shall consume the land; 41:31 And the plenty shall not be known in the land by reason of that famine following; for it *shall be* very grievous. 41:32 And for that the dream was doubled unto Pharaoh twice; *it is* because the thing *is* established by God, and God will shortly bring it to pass. 41:33 Now therefore let Pharaoh look out a man discreet and wise, and set him over the land of Egypt. 41:34 Let Pharaoh do *this,* and let him appoint officers over the land, and take up the fifth part of the land of Egypt in the seven plenteous years. 41:35 And let them gather all the food of those good years that come, and lay up corn under the hand of Pharaoh, and let them keep food in the cities. 41:36 And that food shall be for store to the land against the seven years of famine, which shall be in the land of Egypt; that the land perish not through the famine.

## యోసేపును అధికారిగా నియమించిన ఫరో

37 ఆ మాట ఫరో దృష్టికిని అతని సమస్త సేవకుల దృష్టికిని యుక్తమైయుండెను గనుక 38 అతడు తన సేవకులను చూచి-ఇతనివలె దేవుని ఆత్మగల మనుష్యుని కనుగొనగలమా అని యనెను. 39 మరియు ఫరో-దేవుడు ఇదంతయు నీకు తెలియపరచెను గనుక నీవలె వివేకజ్ఞానములు గలవారెవరును లేరు. 40 నీవు నా యింటికి అధికారివై యుండవలెను, నా ప్రజలందరు నీకు విధేయులై యుందురు; సింహాసన విషయములో మాత్రఎ నేను నీకంటె పైవాడనై యుందునని యోసేపుతో చెప్పెను. 41 మరియు ఫరో-చూడుము, ఐగుప్తు దేశమంతటి మీద నిన్ను నియమించి యున్నానని యోసేపుతో చెప్పెను. 42 మరియు ఫరో తన చేతినున్న తన ఉంగరము తీసి యోసేపు చేతిని పెట్టి, సన్నపునారబట్టలు అతనికి తొడిగించి, అతని మెడకు బంగారుగొలుసు వేసి 43 తన రెండవ రథముమీద అతని నెక్కించెను. అప్పుడు - వందనము చేయుడని అతని ముందర జనులు కేకలువేసిరి. అట్లు ఐగుప్తు దేశమంతటిమీద అతని నియమించెను. 44 మరియు ఫరో యోసేపుతో-ఫరోను నేనే; అయినను నీ సెలవు లేక ఐగుప్తు దేశమంతటను ఏ మనుష్యుడును తన చేతినైనను కాలినైనను ఎత్తకూడదని చెప్పెను. 45 మరియు ఫరో యోసేపునకు జప్నత్ప నేహు అను పేరు పెట్టి, అతనికి ఓనుయొక్క యాజకుడైన పోతీఫెర కుమార్తెయగు ఆసెనతునిచ్చి పెండ్లిచేసెను. ***J***

***oseph is highly advanced.*** 41:37 And the thing was good in the eyes of Pharaoh, and in the eyes of all his servants. 41:38 And Pharaoh said unto his servants, Can we find *such a one* as this *is,* a man in whom the Spirit of God is? 41:39 And Pharaoh said unto Joseph, Forasmuch as God hath shewed thee all this, *there is* none so discreet and wise as thou *art:* 41:40 Thou shalt be over my house, and according unto thy word shall all my people be ruled: only in the throne will I be greater than thou. 41:41 And Pharaoh said unto Joseph, See, I have set thee over all the land of Egypt. 41:42 And Pharaoh took off his ring from his hand, and put it upon Joseph's hand, and arrayed him in vestures of fine linen, and put a gold chain about his neck; 41:43 And he made him to ride in the second chariot which he had; and they cried before him, Bow the knee: and he made him *ruler* over all the land of Egypt. 41:44 And Pharaoh said unto Joseph, I *am* Pharaoh, and without thee shall no man lift up his hand or foot in all the land of Egypt. 41:45 And Pharaoh called Joseph's name Zaphnath-paaneah; and he gave him to wife Asenath the daughter of Poti- pherah priest of On. And Joseph went out over *all* the land of Egypt.

## యోసేపు కుమారులు - ఐగుప్తు దేశమందంతటను కరవు

46 యోసేపు బయలుదేరి ఐగుప్తు దేశమందంతట సంచరించెను. యోసేపు ఐగుప్తు రాజైన ఫరోయెదుట నిలిచినప్పుడు ముప్పది
సంవత్సరములవాడై యుండెను. అప్పుడు యోసేపు ఫరో యెదుటనుండి వెళ్లి ఐగుప్తు దేశమందంతట సంచారము చేసెను. 47 సమృద్ధిగా
పంటపండిన యేడు సంవత్సరములలో భూమి బహు విరివిగా పండెను. 48 ఐగుప్తు దేశమందున్న యేడు సంవత్సరముల ఆహార
మంతయు అతడు సమకూర్చి, ఆయా పట్టణములలో దాని నిలువచేసెను. ఏ పట్టణము చుట్టునుండు పొలము యొక్క ధాన్యము
ఆ పట్టణమందే నిలువచేసెను. 49 యోసేపు సముద్రపు ఇసుకవలె అతివిస్తారముగా ధాన్యము పోగుచేసెను కొలుచుట అసాధ్యమాయెను
గనుక కొలుచుట మానివేసెను. 50 కరవు సంవత్సరములు రాకమునుపు యోసేపుకిద్దరు కుమారులు పుట్టిరి. ఓనుయొక్క యాజకుడైన
పోతీఫెర కుమార్తెయగు ఆసెనతు అతనికి వారిని కనెను. 51 అప్పుడు యోసేపు-దేవుడు నా సమస్తబాధను నా తండ్రియింటి వారి
నందరిని నేను మరచిపోవునట్లు చేసెనని చెప్పి తన జ్యేష్ఠకుమారునికి మనష్షే అను పేరు పెట్టెను. 52 తరువాత అతడు-నాకు బాధ
కలిగిన దేశమందు దేవుడు నన్ను అభివృద్ధిపొందించెనని చెప్పి, రెండవవానికి ఎఫ్రాయిము అను పేరు పెట్టెను. 53 ఐగుప్తు దేశమందు
సమృద్ధిగా పంటపండిన సంవత్సరములు గడచిన తరువాత 54 యోసేపు చెప్పిన ప్రకారము ఏడు కరవు సంవత్సరములు ఆరంభ
మాయెను గాని ఐగుప్తు దేశమందంతటను ఆహారముండెను. 55 ఐగుప్తు దేశమందంతటను కరవు వచ్చినప్పుడు ఆ దేశస్థులు ఆహారము
కోసరము ఫరోతో మొరపెట్టుకొనిరి, అప్పుడు ఫరో-మీరు యోసేపునొద్దకు వెళ్లి అతడు మీతో చెప్పునట్లు చేయుడని ఐగుప్తీయు
లందరితో చెప్పెను. 56 కరవు ఆ దేశమందంతటను ఉండెను గనుక యోసేపు కొట్లన్నియు విప్పించి ఐగుప్తీయులకు ధాన్యమమ్మకము
చేసెను. ఐగుప్తు దేశమందు ఆ కరవు భారముగా ఉండెను; 57 మరియు ఆ కరవు ప్రతిదేశమందు భారమైనందున సమస్త దేశస్థులు
యోసేపునొద్ద ధాన్యము కొనుటకు ఐగుప్తునకు వచ్చిరి.

***Joseph's children, The beginning of the famine.*** 41:46 And Joseph *was* thirty years old when he stood before Pharaoh king of Egypt. And Joseph went out from the presence of Pharaoh, and went throughout all the land of Egypt. 41:47 And in the seven plenteous years the earth brought forth by handfuls. 41:48 And he gathered up all the food of the seven years, which were in the land of Egypt, and laid up the food in the cities: the food of the field, which *was* round about every city, laid he up in the same. 41:49 And Joseph gathered corn as the sand of the sea, very much, until he left numbering; for *it was* without number. 41:50 And unto Joseph were born two sons before the years of famine came, which Asenath the daughter of Poti- pherah priest of On bare unto him. 41:51 And Joseph called the name of the firstborn Manasseh: For God, *said he,* hath made me forget all my toil, and all my father's house. 41:52 And the name of the second called he Ephraim: For God hath caused me to be fruitful in the land of my affliction. 41:53 And the seven years of plenteousness, that was in the land of Egypt, were ended. 41:54 And the seven years of dearth began to come, according as Joseph had said: and the dearth was in all lands; but in all the land of Egypt there was bread. 41:55 And when all the land of Egypt was famished, the people cried to Pharaoh for bread: and Pharaoh said unto all the Egyptians, Go unto Joseph; what he saith to you, do. 41:56 And the famine was over all the face of the earth: and Joseph opened all the storehouses, and sold unto the Egyptians; and the famine waxed sore in the land of Egypt. 41:57 And all countries came into Egypt to Joseph for to buy *corn;* because that the famine was so sore in all lands.